క్లుప్తంగా

జూన్ 29న లోక్‌అదాలత్

రాజాం సిటీ: స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జూన్ 29వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నామని సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరుపార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాడంగిలో భారీవర్షం



వర్షానికి తడిసిన బాడంగి మెయిన్ రోడ్డు

బాడంగి: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా మేఘావృతమై అరగంటకు పైగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. ఇన్నాళ్లు వేసవి ఎండలతో ఉక్కపోతతో గుర్రైన ప్రజలు కాస్త ఉపశమనం పొందారు.

బీప్ సౌండ్ వస్తేనే ఓటు పడినట్లు..



పారంపేటలో ఈవీఎంలో ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు

రేగిడి: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పారంపేట, కొర్లవలస గ్రామాల్లోని ఓటర్లకు ఈవీఎం ఆధారంగా ఓటు వేసే విధానంపై వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు గురువారం అవగాహన కల్పించారు. వైఎస్సార్ సీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులను కోరారు. అనంతరం ఈవీఎంలో ఓటు వేయడాన్ని వివరించిన ఆయన.. ఈవీఎంలో క్రమసంఖ్య 3కు ఎదురుగా ఉన్న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా తలే రాజేష్‌ను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఓటు వేసేటప్పుడు గ్రీన్‌లైట్ వెలుగుతుందని, ఆ తర్వాత బీప్ సౌండ్ వస్తుందని, దీంతో ఓటు వేయడం పూర్తయినట్లు అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కె.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ పరిశీలన



సిరిమాను తిరిగే ప్రాంతాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి: దాడితల్లి, సరేపోలమ్మ ఉత్సవాల నేపథ్యంలో స్థానిక పట్టణ పరిధిలోని గొల్లపల్లి, పాతబొబ్బిలి, ఆకుల రెల్లివీధి, రెడ్డిక వీధి, మార్కెట్ రోడ్డు, రావువారి వీధి, మెయిన్‌రోడ్డు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో సిరిమాను ఊరేగింపు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, శానిటరీ, పర్యావరణ, పబ్లిక్ హెల్త్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మానవ సేవే.. మాధవ సేవ..



గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న హైకోర్టు న్యాయవాది వేణుగోపాలనాయుడు

రేగిడి: మానవ సేవే.. మాధవ సేవ అని హైకోర్టు న్యాయవాది మామిడి వేణుగోపాలనాయుడు అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో వైద్య తనిఖీల నిమిత్తం విచ్చేసిన గర్భిణులు, బాలింతలకు సత్యసాయి భక్తులు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆపదలో ఉన్న వారికి తమవంతు సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సత్యసాయి జోనల్ కన్వీనర్ కరణం రామకృష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారి అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం

బాడంగి: మండలంలోని బొత్సవానివలసలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. ప్రమాదం ఎలా జరిగిందన్న దానికి గల కారణాలు ఇంకా తెలియరావాల్సి ఉంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక ఫైర్ ఆఫీసర్ రామినాయుడు తమ సిబ్బందితో కలిసి వాహనంతో వచ్చి మంటలను ఆర్పివేశారు. కాలిపోయిన గడ్డివాములు గ్రామానికి చెందిన బొత్స భాస్కరరావు, తిరుపతి, అప్పలస్వామివిగా తెలుస్తోంది.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

రాజాం:

రాష్ట్రంలోని అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ కోరారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చయ్యపేటలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. అందరూ బాగుండాలన్న సదుద్దేశ్యంతోనే సీఎం జగన్మోహన్‌రెడ్డి కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చేశారన్నారు. మరోవైపు ప్రతీ గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలు, రైతు సేవలు, ఆరోగ్య సేవలు అందేలా చేశారన్నారు. అలాగే ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు మెండుగా కల్పించారన్నారు.



లచ్చయ్యపేటలో ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్‌కు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు

ఎన్నికల వేళ మోసపూరిత హామీలతో ఓట్లు కోసం ఇంటింటికీ వస్తున్న టీడీపీ నేతలను నమ్మవద్దన్నారు. పొరపాటున టీడీపీని గెలిపిస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలేవీ ఉండవన్నారు. మనమంతా బాగుండాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని, ఆ దిశగా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. పార్టీకి కంచుకోటగా పేరొందిన ఈ గ్రామంలోని ప్రతిఒక్కరికీ వైఎస్సార్ అన్నా.. పార్టీ అన్నా... జగనన్న అన్నా.. అమితమైన ప్రేమాభిమానాలు అని తెలిసిందని, చాలా సంతోషమన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, నాయకులు కాలెపు శేఖర్, జినగం ఈశ్వరరావు, గుంటముక్కల సప్తగిరి, కోల్లా రమ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని నమ్మి మోసపోవద్దు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



జగన్నాథవలసలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి

తెర్లాం: ఎన్నికల వేళ మోసపూరిత హామీలతో మళ్లీ వస్తున్న టీడీపీ కూటమి నేతలను నమ్మి మరోసారి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు హితవు పలికారు. మండలంలోని డి.గదబవలస, గోపాలవలస, జగన్నాథవలస, మాదంబట్లవలస, పాములవలస, కాగాం, మోదుగువలస, వి.చిన్నయ్యపేట, చుక్కవలస గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన పాలనలో మేలు జరిగితేనే ఓటు వేయమని ప్రజలను కోరారని, అలా అడిగే దమ్మున్న నాయకుడు ఈ దేశంలోనే లేరన్నారు. గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం చాలా జరిగిందన్నారు. ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిస్తూ రోడ్లు, కాలువలు, విద్యుత్, తాగునీరు వంటి వసతులు కల్పించారన్నారు. టీడీపీ ప్రలోభాలకు లొంగవద్దని, 2014లో ఇదే కూటమి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన సంగతి గుర్తు తెచ్చుకోవాలన్నారు. సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచిన జగనన్నకు మనమంతా అండగా నిలవాలన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుపై వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జీరావు, జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, రమాదేవి అప్పలరాజు, పార్టీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు, డీసీసీబీ డైరెక్టర్ బోను అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేణుగోపాలనాయుడు

బొబ్బిలి: మండలంలోని పాతపెంట గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు టీడీపీని వీడి, గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయానికి వచ్చి, పార్టీలో చేరిన వారందరికీ నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారిని కోరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్లు కడియాల సతీష్, ఎస్.లక్ష్మి, మాజీ ఎంపీటీసీ గోపాలం తదితర కుటుంబాల వారు ఉన్నారు. వీరు మాట్లాడుతూ తామంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన నచ్చే పార్టీలో చేరామని, వస్తున్న ఎన్నికల్లోనూ మళ్లీ ఆయననే ముఖ్యమంత్రిని చేసుకుంటామని, ఆ దిశగా తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు.

కొండంపేటలో టీడీపీకి షాక్..

రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేట గ్రామంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఆ గ్రామానికి చెందిన 50 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో గురువారం చేరారు. వారందరికీ పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన నచ్చే తామంతా పార్టీలో చేరామని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సలాది తులసీదాస్, సలాది సతీష్, తోట తిరుమలరావు, కెల్ల సతీష్, ముత్యాల రాము, ఎస్.వెంకటరావు, ఎస్.రామదాసు తదితరులు పాల్గొన్నారు.



రాజాం: కొండంపేటలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో పార్టీ నేతలు

మేమంతా వైఎస్సార్ సీపీలోనే..



పార్టీలో చేరిన ఆరికతోట యువకులు

రామభద్రపురం: మేమంతా వైఎస్సార్ సీపీలోనే ఉన్నామని, తామంతా టీడీపీలో చేరినట్లు సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని మండలంలోని ఆరికతోట గ్రామ వైఎస్సార్ సీపీ కార్యకర్తలు స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని వారు గురువారం గ్రామంలో వెల్లడిస్తూ వైస్ ఎంపీపీ పెంకి అరుణ, సర్పంచ్ ప్రతినిధి పెంకి భీమయ్య సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలు మళ్లీ వేసుకుని, జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలు చేశారు. పార్టీలో చేరిన వారిలో పి.చిట్టిబాబు, కె.పృథ్వీ, ఎస్.ప్రసాద్, ఎస్.జస్వంత్, పి.సిద్ధు, వి.జెమిని, కె.క్రాంతి, పి.నవీన్, పి.శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. వీరంతా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో తమ కుటుంబాలు లబ్ధి పొందాయని, ఇంతటి మంచి పార్టీని విడిచిపెట్టి, టీడీపీలోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పి.శేఖర్‌బాబు, ఏపీ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



ఉద్దవోలులో ఎన్నికల నిబంధనలను గ్రామస్తులకు వివరిస్తున్న బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు

తెర్లాం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని బొబ్బిలి డీఎస్పీ పి.శ్రీనివాసరావు కోరారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని ఉద్దవోలు గ్రామంలో గ్రామపెద్దలు, గ్రామస్తులతో గురువారం సమావేశమైన ఆయన ఎన్నికల నిబంధనలు, ఎన్నికల సమయంలో ప్రజలు పాటించాల్సిన సంయమనంపై పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఎన్నికల రోజు, ఎన్నికల ముందురోజు గుంపులు గుంపులుగా వ్యక్తులు తిరగరాదన్నారు. తగాదాలకు పాల్పడినా, ఎన్నికల నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో గొడవలు జరగకుండా గ్రామపెద్దలే చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు, తెర్లాం ఎస్‌ఐ ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో వివాదాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్‌ఐ ఇ.శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. మండలంలోని కొండవలస గ్రామంలో ఎన్నికల నిబంధనలు, ఎన్నికల రోజు గొడవలు జరగకుండా వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రాజాం సిటీ: లక్ష్మీపురంలో ప్రచారంలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా సీఎం జగన్ ఫొటోలు ప్రదర్శిస్తున్న గ్రామస్తులు



రామభద్రపురం: రామభద్రపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు

వైఎస్సార్ సీపీని గెలిపించండి

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం జోరందుకుంది. గురువారం చేపట్టిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తుండడం విశేషం. – సాక్షి నెట్‌వర్క్.



వంగర: వి.వి.ఆర్.పేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి



రాజాం: మీనాక్షినగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సతీమణి మాధవీలత



సంతకవిటి: గోవిందపురంలో ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న జేసీఎస్ కన్వీనర్ రమేష్‌నాయుడు



రామభద్రపురం: తారాపురంలో ఉపాధి పనుల వద్ద ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వేతనదారులను అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు నిర్మల



రాజాం సిటీ: జోరువానలోనూ బొద్దాంలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న పార్టీ అభిమానులు



రాజాం: మారేడుబాకలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న వైస్ ఎంపీపీ వెంకటేష్ తదితరులు



వంగర: చినరాజులగుమడలో సర్పంచ్ ఉషారాణి ప్రచారం



బాడంగి: వాడాడలో వైఎస్సార్ సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం



సంతకవిటి: మండాకురిటిలో ఎన్నికల ప్రచారంలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయడాన్ని నేర్పిస్తున్న సర్పంచ్ జ్యోతీశ్వరరావు



తెర్లాం: కూనాయవలసలో వర్షంలోనూ ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ మద్దతుదారులు



బాడంగి: కోడూరులో ఈవీఎంలో ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు



రాజాం: పెనుబాకలో జెడ్పీటీసీ నర్సింహులు ఎన్నికల ప్రచారం



రేగిడి: నాయరాలవలసలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా గ్రామస్తుల ఎన్నికల ప్రచారం



బొబ్బిలి పట్టణంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ గోపాలరావు



తెర్లాం: ఉద్దవోలులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు